# కర్నూలు | నంద్యాల వార్త

22 ఏప్రిల్ , 2023 శనివారం పేజీలు 4


## సర్వేయర్లు క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

- చెంచులకు పెండింగ్‌లో ఉన్న రేషన్‌కార్డులు జారీచేయాలి
- సర్వే రెవిన్యూ అంశాల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేధించండి
- జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్,



**నంద్యాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** మండల సర్వేయర్లు క్రమశిక్షణతో విధులు నిర్వహించి ప్యూరిఫికేషన్ అఫ్ ల్యాండ్ రికార్డ్స్ కింద పెండింగ్‌లో వున్న సర్వేలను త్వరితగతిన పూర్తిచేయాలని శుక్రవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ ద్వారా మండల తహశీల్దాం లను అదేశించారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టరు టి నిశాంతిలు మాట్లాడుతూ మండలాల్లోని సర్వే భూసేకరణ, ఇళ్ళ పట్టాలు, కోర్టు కేసులు సత్వరమే పరిష్కారం చూపాలన్నారు. బండి ఆత్మకూరు,చాగలమర్రి, ప్యాపిలి మండలాల్లో పెండింగ్‌లో వున్న పిఓఎల్‌ఆర్ రీసర్వేను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లాలోని రీసర్వే కార్యక్రమాన్ని పకడ భందిగా చేపట్టి నిర్ణిత గడువులోపూర్తిచేయాలని మండల సర్వేయర్లను, ల్యాండ్ అండ్ సర్వే శ్రీరామ్ మోహన్‌ను అదేశించారు. బనగానపల్లె, జూపా డుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లె తదితర మండలాల్లోని ఎస్సీ, ఎస్టీ కోసం గ్రామాల్లో శా శ్మశానవాటికలకు స్థలాలు గుర్తించి వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని, అసైన్‌మెంటు ల్యాండ్ డిమార్కింగ్‌కు సంబంధించి బేతంచెర్ల 30 ఎకరాలు, శిరివెళ్ల 6.07 ఎకరాలు, ప్యాపిలిలో 70 ఎకరాలు పాములపాడులో 30 ఎకరాలు పెండింగ్‌లో ఉందని ఇందుకు సంబంధించి ప్రణాళికా కార్యచరణ రూపొందించి త్వరగతిన సమర్పించాలని మండల తహాశాల్దార్‌లకు కలెక్టరు అదేశించారు. బనగానపల్లె, శ్రీశైలం, బండి ఆత్మకూరు, మిడుతూరు, బేతంచెర్ల తదితర 11 మండలాల హౌసింగ్ డేటా వివరాలు సమర్పించాలని, ఫిబ్రవరి నెలకు సబంధించి స్పందన గ్రీవెన్స్ అనాలసిస్ చేసి ఏఏ సబ్జెక్టులు ఏఏ సచివాలయాల నుంచి అధికంగా ధరఖాస్తులు వచ్చాయో

2లో

"వరాల వసంతం, శుభాల సరోవరం సర్వమానవాళికి కారుణ్య వర్షిణి అయిన రంజాన్ మాసం వేనవేల దైవానుగ్రహాలను ప్రపంచ మానవులకు పంచి పెట్టింది..రోజులో అధికభాగం కఠోర ఉపవాసం..సదా దైవ ప్రార్ధన.. పేదలను ఆదుకోవాలనే ఉద్భోధ.. సామరసాన్ని చాటే విందులు..ఇదీ నెల రోజుల దీక్షల ప్రతిఫలమైన ఈద్ విశిష్టత"..

*"మానవులు దైనందిన జీవితంలో తమకు సరిపడ్డ ధనం, ఐశ్వర్యంను పొందినప్పడు వారు సంపాదించిన ధనంనకు సరైన విలువలను ఆపాదించుట కొరకు ఒక క్రమపద్ధతిలో తమ సంపాదనను పేదలకు పంచిపెట్టి, దేవుడు సమస్త జీవరాసుల కోసం సంవత్సరంలోని ll నెలలు కేటా యించి ఒక్క రంజాన్ మాసాన్ని మాత్రం తన కోసం పెట్టుకున్నట్లు మహమ్మద్ ప్రవక్త తన సందేశంలో సెలవిచ్చాడని ముస్లీం హాజీలు, మత గురువులైన ఇమామ్‌లు తెలియజేస్తున్నారు. అందుకే దీక్షలకు ప్రతి ఫలంగా, నియమ నిష్టలకు ప్రతీకగా రంజాన్ నిలిచిందని చెప్పవచ్చు. నెల రోజుల అనంతరం ఆకాశంలో చంద్రవంక దర్శనమివ్వడంతో దీక్షలను విరమిస్తూ ముస్లీం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకుంటారు".*

**కోసిగి, ప్రభాతవార్త**



పొరుగు వారికి మేలు చేయడమే లక్ష్యం..

ఆకాశంలో దర్శనమిచ్చిన చంద్రవంక..

దీక్షలకు సెలవిక..

నేడు రంజాన్ పండుగ..




## దీక్షలకు ప్రతిఫలం.. రంజాన్..!

• వివరాలు 2లో



## శ్రీరామకోటి పుస్తకావిష్కరణ చేసిన టీజి భరత్

**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** శ్రీరామకోటీ రాయలన్న ఆలోచన ఎంతో గొప్పదని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజి భరత్ అన్నారు. నగరంలోని ఎండోమెంట్ గోశాలలో ఆవోపా ఆధ్వర్యంలో చేపట్టిన 108 కోట్ల శ్రీరామ నామ లిఖీత యజ్ఞం పుస్తకాన్ని టిజి భరత్ అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోయిన ఈ రోజుల్లో శ్రీరామ కోటి రాయాలన్నా ఆలోచనను ఆచరణలోకి తీసుకురావడం గొప్ప కార్యక్రమం అన్నారు. హిందువులు ఎప్పటి నుంచో ఎదురుచుస్తున్న అయోధ్యలో శ్రీరామాలయ నిర్మాణం ఈ తరంలో పూర్తి కావడం మనం చేసుకున్న అదృష్టమన్నారు. ఇక శ్రీరామకోటి కోటిసార్లు రాసిన వారిని గుర్తించి సత్కరించాలన్నారు. అప్పుడే శ్రీరామకోటి విలువ ఇప్పటి తరానికి తెలుసో ుందన్నారు. చరిత్రను ఏవరు మర్చిపోకూడదన్నారు. ఈకార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ, లలిత పీఠం సుబ్బుస్వామి, భజరంగ్ దళ్ ప్రతాపరెడ్డి, ఆవోపా యుగంధర్, సురేష్ జగదీష్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో.. నెమలి మృతి

**మిడుతూరు, ఏప్రిల్21, ప్రభాతవార్త ;** మండలకేంద్రంలో మిడు తూరులో పరిధిలోని మడ అనే ప్రాంతంలో ఆంజనే యస్వామి గుడి సమీపంలో ఒక పెద్ద నెమలి కుక్కల దాడిలో మృతిచెందినట్లు తెలిసింది. నెమళ్లు తరుచుగా నీటికోసం ఈ ప్రాంతానికి వస్తుంటాయి. నీటికోసం వచ్చిన నెమలిపై కుక్కలు దాడి చేసినట్లు తెలుస్తుంది. సంఘటన ప్రాంతానికి ఆ పరిసర ప్రాంతాల్లో కుక్కలు సంచరిస్తున్నాయి. నెమలి తల, మొండెం రెండు భాగాలుగా విడివిడిగా పడి ఉన్నాయి. నెమలి శరీర భాగాలను కుక్కలు పీకుతున్నట్లు కనపడుతుంది. గతంలో ఇదే ప్రాంతంలో వైరస్ సోకి ఐదు నెమళ్లు మృత్యువాత పడ్డాయి.







## ముదిరి పాకానపడిన నంద్యాల-జమ్ములమడుగు జాతీయ రహదారి వివాదం

- కానాల సెంటర్‌లో సిపిఎం రైతు సంఘం బాధితుల ధర్నా
- ఎంపీ పోచా కాన్వాయ్‌ని అడ్డుకున్న వామపక్ష రైతు సంఘాలు
- పోలీసులకు - రైతులు సిపిఎం నేతల వాగ్వివాదం
- ప్రజలను తోసుకుంటూ కాన్వాయ్ వెళ్లెందుకు ప్రయత్నించిన పోలీసులు

**నంద్యాల రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** నంద్యాల-జమ్ములమడుగు 167కె జాతీయ రహదారి వివాదం రోజు రోజుకు పుంజుకుటుంది. సిపిఎం రైతు సంఘాలు, బాధిత రైతులు రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. కోవెల కుంట్లకు వెళ్తున్న ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి కాన్వాయ్‌ను బాధిత రైతులు, వామపక్షనాయకులు, సంఘాలు అడ్డుకోవడంతో పోలీసు లు, రైతులు సిపిఎం నేతలకు వాగ్వి వాదం చేసుకుంటూ ప్రజలనుచూ సుకుంటూ పోలీసు కాన్వాయ్ వెళ్లెందుకు ప్రయత్నించగా రైతులు రోడ్డుకు అడ్డంగా పండుకొని తొక్కిం చుకుంటు వెళ్లండని నినాదాలు చేశారు. ఎంపీ పోచా కారు దిగి రైతుల వద్దకు వచ్చి రైతులకు జరుగుతున్న అన్యాయయాన్ని విచారించి తమది ఏమి తప్పులేదని కేంద్ర ప్రభుత్వంమే చేసిందని చెప్పుకుంటూ వచ్చారు. ఉద్దేశ్యపూర్వ కంగానే రహదారి అలైన్‌మెంట్ మార్చారని ఎంపీ పోచా బ్రహ్మనంద రెడ్డి ఎదుట రైతులు అందోళన చేసి సర్వే నిలుపుదల చేయాలని డిమాండ్ చేయడంతో ఎట్టకేలకు ఎంపీ సంఘటన స్థలం నుంచి ఎంపీ



జేసి టి నిశాంతితో ఫోన్ ద్వారా మాట్లాడి సర్వే పనులను అపేయాలని గ్రామ సభ నిర్వహించి సర్వేచేయాలని అదేశించారు. సర్వే అపినట్లు ప్రకటించడంతో రైతులు అందోళన విరమించారు.తమకు న్యాయం జరగకపోతే దేనికకైనా సిద్దమంటూ రైతులు, వామపక్షనాయకులు అరోపించారు. ఇందులో అధికంగా సన్నా, చిన్నకారు రైతులు భూములు కోల్పోతున్నారని వాపోయారు.

## నారా లోకేష్ పాదయాత్రలో ఉద్రిక్తత..!

- ఇరువర్గాలకు నచ్చజెబుతున్న డీయస్పీ వినోద్‌కుమార్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం ఆదోని నియోజకవర్గంలో ఆ పార్టీ ఇన్‌చార్జి మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో రెండోరోజు జరిగింది. ఆదోని ఆర్ట్స్ అర్‌సైన్స్ కళాశాల మీదుగా పట్టణంలోని భీమాస్ సర్కిల్‌లోకి లోకేష్ యువగళం పాదయాత్ర రాగానే గో బ్యాక్ నారా లోకేష్ అంటూ వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

• వివరాలు 4లో



**ఆదోనిటౌన్, ఏప్రిల్21, ప్రభాతవార్త ;** అంతకముందు వైఎస్సార్సీపీ నాయకులు దేవా, సురేష్, కిషోర్, దుర్గప్ప, లక్ష్మి నారాయణ, తాయన్న, కౌన్సిలర్ అశోక్, వసీం ఆధ్వర్యంలో ఫ్లకార్డులు ప్రదర్శి స్తూ మూడు రాజధానులకు మద్దతుగా నినాదాలు చేస్తూ రైల్వేస్టేషన్ రోడ్డులోని కోట్ల విగ్రహం వద్ద నిరసన చేశారు. అక్కడికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పోటాపోటీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా ఐ టీడీపీ కన్వీనర్ సజ్జత్‌హుసేన్, ఇతరులు భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలోనే తోపులాట జరిగింది. అప్రమత్తమైన పోలీసులు ఇరువురిని చెదరగొట్టేందుకు అతి కష్టం మీద యత్నించారు. ఏమాత్రం ఆదమరిచినా పరిస్థితి చేయిదాటి తీవ్ర ఘర్షణకు అవకాశం ఉండేది. టీడీపీ వైసీపీ వర్గాల మధ్య తీవ్ర పదజాలం మాట్లాడుతూ ఒకరినొకరు దూషించుకున్నారు. డీయస్పీ వినోద్‌కుమార్, సీఐలు శ్రీరామ్, శ్రీనివాసనాయక్, ఈశ్వరయ్య, ఎస్ఐలు విజయలక్ష్మి వారిని చెదరగొట్టారు. వైసీపీ వర్గీయులను రాజశ్రీ హోటల్ వద్ద ఉంచారు. ఈ సందర్భంలోనే లోకేష్ పాదయాత్ర కోట్ల కూడలి మీదుగా మున్సిపల్ రోడ్డులో సాగుతుండగా వైసీపీ నాయకుడు పెద్దరెడ్డి శ్రీనివాసరెడ్డి లోకేష్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేయడంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఒక్కసారిగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేకలు వేయడంతో భయానక వాతావరణం నెలకొంది. గుర్తు తెలియని వ్యక్తులు పెద్దరెడ్డిశ్రీనివాస్‌రెడ్డిపై భౌతిక దాడికి దిగారు. శ్రీనివాస్‌రెడ్డి తప్పించుకునే ప్రయత్నంలో ఓ దుకాణంలోకి దాక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి చెదరగొట్టి పరిస్థితిని చక్క దిద్దారు. వేలాది మంది కార్యకర్తలు, నాయకులు హాజరవుతున్న సందర్భంగా అధికార పార్టీ నాయకులు ఇలా నిరసన చేపట్టడం ఏమిటని పలువురు నిందించారు. నినాదాలు చేసుకుంటూ నారా లోకేష్ పాదయాత్ర ముందుకు సాగింది.

## కరోనాలోపెచ్చులూడి వ్యక్తి మృతితో చలించి నిర్మాణమునకు పూనుకున్నాము-కాటసాని





**కోవెలకుంట్ల,ఏప్రిల్ 21,ప్రభాతవార్త** కోవెలకుంట్ల అర్టిసి బస్టాండులో కరోనా కాలంలో పెచ్చులూడి వ్యక్తి మృతి చెందడముతో చలించి నిదుల మంజూరు చేయించి నూతన బస్ స్టేషన్ నిర్మిణము చేయించానని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. కోవెలకుంట్ల అర్టిసి బస్టాండును రూ 61లక్షల నిదులతో నూతనంగా నిర్మిణము చేపట్టడము జరిగింది.దానిని అర్టిసి చైర్మన్ అబ్బిరెడ్డి మళి ్లకార్జునరెడ్డి.యంపిడి తిరుమలరావు, యంపి పోచాబ్రహ్మనందరెడ్డితో కలసి ప్రారబించడమే కాకుండా ప్రయానికుల దప్పిక తీర్చడానికి తన సొంత డబ్బులో కొనుగోలు చేసి కూలింగు ప్లాంటును అయన ప్రారంబించారు అనంతరము ఏర్పాట్లు చేసిన సమావేశములో యంయల్ఎ మట్లాడుతూ కోవెలకుంట్ల అర్టిసి బస్టాండును 1984లో ప్రారంబించి 1986లో పూర్తి చేశారన్నారు. అయితే అది శిథిలావ్యస్థకు చేరుకో వడము ప్రయానికులు నానా ఇబ్బందులు పడ్డారని చెప్పారు.ఇలాంటి సమయంలో కరోనా సమయంలో ఓ వ్యక్తి పెచ్చులూడి మృతి చెందడము జరిగిందని అక్కడ మరో వ్యక్తి ప్రాణాలు పోకుండా ఉండాలనే సంకల్పముతో చైర్మన్ మల్లికార్జునరెడ్డి,యండిన కలువడము జరిగిందని చెప్పారు.దీనితో వారు ముందుగా 48లక్షలు మంజూరు చేశారని అవి సరిపోక పోవడము వాటిని 61లక్షలకు పెంచి పూర్తి చేశారని చెప్పారు .అలాగే ఇక్కడ డియం అఫీసుకు కూడా రేకుల షెడ్డులో కొనసాగు తున్నదని అలాగే గ్యారేజిలో సిసి రోడ్డు, బస్టాండులో సిసపి రోడ్డుకు నిదులు మంజూరు చేయాలని శ్రీశైలం, విజయవాడ, బెంగుళూరులకు బస్సులు నడుపాలని కోరారు. అనం తరము యంపిడి తిరుమలరావు మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్టిసికి అన్ని విదాలసహాయ సహకా రాలు అందించచడము జరుగుతుందని చెప్పారు.అలాగే రాష్ట్రంలో 2700వందల నూతన బస్సులు మంజూరు చేశారని చెప్పారు.అలాగే కార్మికులు బకాయిలుత్వరలోనే చెల్లిస్తామనిచెప్పారు.కరోనా కాలంలో అర్టిసికి కార్మికులకు 250కోట్లు జీతాబత్యాలు చెల్లించడము జరిగిందన్నారు. ప్రతి నెల ఒకట తేదిన అర్టిసి కార్మికులకు జీతాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికి దక్కిందని చెప్పారు.అలాగే ఇక్కడ ఉన్న ఖాళీ స్థలాలను టెండర్ల ద్వారా లీజుకు ఇస్తామని చెప్పారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి

**కర్నూలు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.జి.సృజన రహదారి అంశాలపై సమీక్ష నిర్వహిస్తూ ఓర్వకల్లు వద్ద అండర్ పాస్ నిర్మాణా నికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎన్హెచ్ 40 అధికారులను ఆదేశించారు. సంతోష్ నగర్ ఫ్లై ఓవర్ వద్ద పూర్తి స్థాయిలో ఐరన్ బ్యారికేడింగ్ లేకపోవడం వల్ల ద్విచక్ర వాహన ప్రమాదాలు ఎక్కువ శాతం జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ దృష్టికి డీఎస్పీ, డిటిసి తెలుపగా అందుకు ఎన్హెచ్ 44 అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరణ ఇస్తూ పూర్తి స్థాయిలో ఐరన్ బ్యారికేడింగ్ ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ ఉన్న వారు వాటిని తొలగించి రోడ్డును వినియో గిస్తున్నారని జిల్లా కలెక్టర్ కు తెలుపగా ప్రజల క్షేమమే మనకు ముఖ్యమని అందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడంతో పాటు ఎక్కడైతే ఐరన్ బ్యారికేడింగ్ తొలగిం చారో పూర్తి చేసి దానికి సంబంధించిన కంప్లయన్స్ రిపోర్టుతో పాటు ఫోటోలను జతచేసి అందజేయాలని, ఏర్పాటు చేసిన ఐరన్ బ్యారికేడింగ్స్ ను ఇతరులు తొలగించకుండా పోలీసులు గట్టి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థాయిలో నెలకు ఒకసారి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే రహదారి భద్రతా సమావేశాలకు నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్లు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. తొలుత రహదారి భద్రతకు సంబంధించిన నివేదికను డిటిసి శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం, ఆర్టీఓ రమేష్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, డిఎంహెచ్ఓ రామ గిడ్డయ్య, జిజిహెచ్ సూపరింటెండెంట్ నరేంద్రనాథ్, పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాసులు, ఆర్టీసి అధికారులు, మున్సిపల్ సిబ్బంది, నేషనల్ హైవే కర్నూలు, అనంతపురం జిల్లాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ఉయ్యాలవాడలో రూ.1.8 కోట్లతో సిసి రోడ్లు, వాటర్ ట్యాంకులు

**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో వాటర్ ట్యాంకులు రూ.75 లక్షలతో, మార్కెట్‌యార్డు రూ.30 లక్షలు, ఎస్సీ కాలనీల్లో సిసి రోడ్లు రూ.5 లక్షలతో, డ్రైనేజి కొరకు రూ.13 లక్షలు, గ్రావెల్ రోడ్ల కొరకు రూ.8.80 లక్షలు, హిందూ స్మశానవాటిక రోడ్డుకు రూ.16.60 లక్షలతో ఖర్చుచేసి పనులు పూర్తిచేయడం జరిగింది. రూ.1.8 కోట్లతో అభివృద్ధి పనులను శుక్రవారం ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు ప్రారంభించారు. ఎస్సీ కాలని నుంచి గ్రామంలోకి రావడానికి రోడ్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు కొరకు రోడ్డు నిర్మిస్తామని ఎంపీ పోచా హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల వైసీపీనాయకులు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్, వ్యవసాయ సలహా అధ్యక్షులు పోచా రాధకృష్ణారెడ్డి, ఎంపీపీ బుడ్డా భాగ్యలక్ష్మమ్మ, జడ్పీటిసి కసాని పుణ్యలక్ష్మీదేవి, కర్రా హార్షవర్ధన్‌రెడ్డి, అల్లూరు మాజీ అరికట్ల శివరామకృష్ణారెడ్డి, కూలూరు రామకృష్ణారెడ్డి, కందుల వెంకటసుబ్బారెడ్డి, కపురం శ్రీనివాసరెడ్డి, ఉయ్యాలవాడ గ్రామ సర్పంచ్ మేకల ఓబులేసు, ఎంపిటిసి గగ్గెర వెంకటేశ్వర్లు,పోచా వెంకటరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గజ్జెల కృష్ణారెడ్డి, మండల వైసీపీ నాయకులు, తహశీల్దార్ రవికుమార్, ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు, ఈఓపిఆర్డీ వెంకటేశ్వర్‌రావు, విఆర్వో రవి, విద్యుత్ ఎఇ గుర్రప్ప వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు స్థలాలను కాపాడాల్సిన ప్రభుత్వమే భక్షించడమేంటి

**కర్నూలు విద్య, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** జర్నలిస్టు స్థలాలను కాపాడాల్సిన ప్రభుత్వమే భక్షించడమేంటని కర్నూలు డిసిసి అధ్యక్షులు సుధాకర్‌బాబు ప్రశ్నించారు. జగన్నాథ్ గట్టులోని జర్నలిస్టుల హౌసింగ్ సొసైటి స్థలంలో అక్రమాలుచోటు చేసుకుంటున్నాయని అందోళన చేస్తుంటే ప్రభుత్వం ఆ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా చూపించడం విడ్డురంగా ఉందని డిసిసి అధ్యక్షులు సుధాకర్‌బాబు, ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా విమర్శించారు. శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడుతూ పాత్రికేయులు కష్టార్జితంతో సంపాదించుకొని ఇళ్లు కట్టుకోవాలన్న కలను ప్రభుత్వం భగ్నం చేయడం బాధకర విషయమన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి పాత్రికేయుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని స్థలాన్ని సొసైటికి అప్పగిస్తే నేడు జగన్‌రెడ్డి ప్రభుత్వం ఆ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా మార్చడం సరైంది కాదన్నారు. జగన్నాథ గట్టులో ఇచ్చిన జర్నలిస్టులకు ఇచ్చిన భూమిని సొసైటి పేరుమీద కాకుండా ప్రభుత్వ భూమి అని ఉండడం సిగ్గుచేటన్నారు. శాంతియుతంగా పోరాటం చేస్తున్న పాత్రికేయులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం మానుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు పత్రాలు సమర్పిస్తున్నా, విన్నవించుకున్నా పాత్రికేయులకు న్యాయం జరగకపోతే ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటో ప్రజలు గుర్తించుకోవాలన్నారు.

## రూ.42.35 లక్షలతో జల్‌జీవన్ మిషన్ పనులు

**:-ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వేదస్వరూప**

**బూదూరు(మంత్రాలయం),ఏప్రిల్ 21,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బూదూరు గ్రామంలో లక్షలతో జల్‌జీవన్ మిషన్ పనులను చేపట్టినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వేదస్వరూప శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రస్తుతం ప్రధాన రహదారి నుండి ఎస్‌సి కాలనీలోని నీటిట్యాంకుకు పైప్‌లైన్ వేస్తున్నట్లు పేర్కొన్నారు. జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామంలో 325 నీటి కొళాయిలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే పనులను ప్రారంభించి గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తామని సెలవిచ్చారు. వీరివెంటవైసిపి నాయకులు జక్కయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హర్ష తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

**ఆదోని, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డు, అక్రిడేషన్ల మంజూరు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఏపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ బసవరాజు, జనరల్ సెక్రటరీ మునెప్పలు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు విన్నవించారు. శుక్రవారం పట్టణంలో జరిగిన యువగళం పాదయాత్రలో ఏపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రెసిడెంట్ బసవరాజు, జనరల్ సెక్రటరీ మునెప్ప, ఉపాధ్యక్షులు విజయ్, మల్లికార్జున, షంషీర్ ఖాన్, పురుషోత్తం, సుధాకర్, రమేష్‌రెడ్డి, ట్రెజరర్ సుధాకర్ తదితరులు నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు అధికమయ్యాయన్నారు. అలాగే అక్రిడేషన్, హెల్త్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేస్తుందని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాట్లాడుతూ టిడిపి హయాంలో జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడ్డామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పెళ్లికానుక అందజేసిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్21, ప్రభాతవార్త:** తమ తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేదల యువతుల వివాహానికి పెళ్లికానుకలను అందజేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం బనగానపల్లె పట్టణంలోని ఈద్గానగర్‌కు చెందిన ఖాజా మొహిద్దీన్ కుమార్తె వివాహం జరగనున్న సందర్భంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి వారికి పెళ్లికానుక అందజేశారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వివాహం చేసుకోబోయే పేద యువతులకు ఉచితంగా పెళ్లికానుక అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పెళ్లికానుకలో పెళ్లి కుమార్తెకు పట్టుచీర, పెళ్లి కుమారుడికి షర్టు, ప్యాంట్ ఉంటాయన్నారు. ఈ పెళ్లికానుకలు కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు అందజేయనున్నట్లు బీసీ రాజారెడ్డి తెలిపారు. ఈ పెళ్లికానుకను కేవలం వధువు తరుపు వారికి మాత్రమే అందజేయడం జరుగుతుందన్నారు. పెళ్లికానుక కావాల్సిన వారు పెళ్లికార్డుతో వచ్చి తమను సంప్రదిస్తే పెళ్లికానుక అందజేస్తామని ఆయన తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలోని బనగానపల్లె, కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల మండలల్లోని ప్రతి గ్రామానికి సంబంధించిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ రాజారెడ్డి తెలిపారు. పట్టణ ఉపసర్పంచ్ బురహానుద్దీన్, కాపులపల్లె మద్దిలేటిరెడ్డి, శేషారెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం వెంకట్రామిరెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, నుశి విష్ణువర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

**– నాయకులు, కార్యకర్తలకు టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పిలుపు**

**కౌతాళం, ఏప్రిల్21, ప్రభాతవార్త ;** మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్రను పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని ఉరుకుంద గ్రామంలో క్లస్టర్‌ఇన్‌చార్జి కొట్రేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో టీడీపీ ఇన్‌చార్జి పాదయాత్రపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. నాఆరా లోకేష్ పాదయాత్రను కనివిని ఎరుగని రీతిలో చరిత్రలో నిలిచిపోయేవిధంగా విజయవంతం చేద్దామని, అందుకు తగ్గట్టుగా గ్రామాల నుంచి జనసమీకరణ చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం నుంచి పాదయాత్రలో పాల్గొనేలా చూసి సమస్యలను నారా లోకేష్ దృష్టికి తీసుకురావాలని కోరారు. పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, అడివప్పగౌడ్, వెంకటపతిరాజు, టీడీపీ సీనియర్ నాయకులు ఉరుకుంద, సంజీవరెడ్డి, టిప్పుసుల్తాన్, రమేష్‌గౌడ్, సిద్ధు, టీఎన్ఎస్ఎఫ్ శివమూర్తి, కురుగోడు విజయ్, రాజబాబు, రైమాన్ తదితరరులు పాల్గొన్నారు.

## కార్మికులు బాదలు విన్నాడు.మాటకు 53వేల మందిని ప్రభుత్వంఉద్యోగులను చేశాడు-అర్టిసి చైర్మన్



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో వైయస్ రాజశేఖరరెడ్డి అర్టిసి కార్మికుల బాదలనుఅర్థము చేసుకుని రూ 500కోట్లు ఇస్తే నేడు తనయుడు ఇచ్చినమాటకు ఏకంగా 53వేల మంది కార్మికులను ప్రభుత్వం ఉద్యోగులుగా చేసిన ఘనగ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని అర్టిసి చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి అన్నారు. కోవెలకుంట్ల అర్టిసి బస్టాండులకు రూ 61లక్షలు మంజూరు చేసి దానిని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి, యంపిడి ద్వారకా తిరుమలరావు సమక్షంలో లాంచనంగా ప్రారంబించారు అనంతరము యంయల్ఎ కాటసాని అద్యక్షతన ఏర్పాట్లు చేసిన సమావేశములో చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూమన ముఖ్యమంత్రి ఇచ్చిన మాట కోసం కట్టుబడ ఉండే మొదటి వ్యక్తి అయ్యారు. తన పాతయాత్రో కొంత మంది అర్టిసి కార్మికులు అయనను కలువగా దేవేడి దయతో మన ప్రభుత్వం వస్తే అర్టిసిని ప్రభుత్వంలో విలీనము చేసి కార్మికులను ప్రభుత్వం ఉద్యోగులుగా చేస్తాని మాట ఇచ్చారు .ఇచ్చినే మాటకు కట్టుబడి ఉండటము అంటే అశమాశ కాదు సుమీ ఒకే ఒక సంతకముతో ఏకంగా 53 వేల మంది కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగులగా చేసి కరోనా కాలంలో కూడా ఒకటవ తేదిన జీతాలు ఇచ్చిన ఘన మన జగనన్నదే అన్నారు. దేశంలో ఉన్న 27 రాష్ట్రాలోకరోనాలో జీతాలు ఇచ్చిన మొదటి వ్యక్తి అన్నారు. అలాగే నాడు తండ్రి అర్టిసి కార్మికుల కోసం రూ 500కోట్లు ఇస్తే నేడు తనముడు ఏకంగా ఉద్యోగులుగా గుర్తించడమే కాకుండ2007 కొత్త బస్సులకు కొనుగోలు చేయాలని అదేశలు జారీ చేశారన్నారు. అలాగే యంయల్ఎ కోరిన విదముగా డియం, అఫీసుకు,. అలాగేఅప్రోచ్‌రోడ్లకు డిపోలోసిసి రోడ్డుకు నిబంధన త్వరలోనే నిదులు మంజూరు చేస్తామని చెప్పారు. యంపి పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ అర్టిసి అందరు అదరించాలని రోడ్డు ఉన్న ప్రతి పల్లెకు అర్టిసి బస్సు వస్తుందని చెప్పారు. ముఖ్యంగా మనప ప్రాంతాలు వ్యవసాయంతో ముడి పడిఉన్న పల్లెలు కాబట్టి మనందరము అర్టిసిని అదరించి బస్సులో ప్రయానించాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ కోవెలకుంట్ల డిపో ఒకానోక సయమంలో మూత వేసిఎత్తి వేయడానికి సిద్దము కాగ మా తండ్రి ఎర్రబోతుల వెంకటరెడ్డి కార్మికులతో కలిసి యుద్ద ప్రాతిపదికన దీక్ష చేపట్టారని దాపి పలితమే నేడు డిపో ఉందని చెప్పారు.

## రక్తహీనత నివారించడానికి మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం

**:- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**ఆదోని రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** మహిళలు, గర్బవతులలో రక్తహీనత నివారించడానికి మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. ముందుగా ముస్లిం సోదరులందరికి ఈద్-ఉల్-ఫిత్ర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్రమైన రంజాన్ పండుగ సందర్బంగా అందరికి ఒక ముఖ్యమైన సందేశాన్ని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆదోని ప్రాంతంలో 50శాతం కంటే ఎక్కువ మంది మహిళలు రక్తహీనతతో భాదపడుతున్నారన్నారు. గర్బిణులు, బాలింతలు, 15-45సం॥ల వయసు గల స్త్రీలు, 11సం॥ల లోపు పిల్లలు రక్తహీనత ఎక్కువగా ఉంటుందని కావున రక్తహీనతను నివారించడానికి తాజా కూరగాయలు పాలకూర, తోటకూర, మునగాకు, బెండ, చిక్కుడు, బీట్‌రూట్, టమోటాలు తీసుకోవాలన్నారు. అలాగే అరటిపండు, యాపిల్, ద్రాక్ష, ఖర్జూర, ఆఫ్రికాట్‌లో ఐరన్ అధికంగా లభిస్తుందన్నారు. స్త్రీలు శ్రద్ధ వహించి పై తెలిపిన ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవాలన్నారు. అలాగే ఆదోని ప్రాంతాన్ని రక్తహీనత రహిత ప్రాంతంగా చేయుటకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు.

## విశేషంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్21, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం శుక్రవారంనాడు సాయం కాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకొని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## 'భూసార పరిక్షలతో అనేక లాభాలు- ఏఒ'

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** రైతన్నలు భూసార పరిక్షలు చేయించుకోవడం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాలలో ఏఒ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో మట్టి నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రాల్లో భూసార పరిక్షల యొక్క ప్రాధాన్యతను, ఆవశ్యకతను తెలియజేస్తూ, రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ నాగరాజు గ్రామ వ్యవసాయ సహాకులు సుబ్రమణ్యం, వనిత, సందీప్, చిన్నయ్య, అయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**:- మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్**

**హొళగుంద, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** మండలంలోని ముస్లిం సోదరులకు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, వార్డుమెంబర్లు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా శుక్రవారం రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసం వేసవి కాలం రావడం జరిగిందని అయితే ముస్లిం సోదరులు వేసవిని కూడా లెక్కచేయకుండ ఉపవాసాలు ఉండి అల్లా కోసం ప్రార్థనలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉండి పేదప్రజలకు దానం చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని వారు పేర్కొన్నారు. నేడు జరిగే రంజాన్ పండుగను ప్రతిఒక్కరు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. పండుగ సందర్బంగా ప్రత్యేకంగా ఈద్గ, మసీదుల దగ్గర పారిశుద్ధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చల్లించినట్లు తెలిపారు. రంజాన్ సందర్బంగా ఈద్గ, మసీదులు విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## ఘనంగా ముస్లీంలకు ఇఫ్తార్ విందు

**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడలోని ముస్లీం సోదరులకు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి స్వగృహం వద్ద మండలంలోని ముస్లీం పెద్దలకు, సోదరులకు ఎంపీ పోచా శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. నెలరోజుల పాటు ముస్లీం సోదరులు ఉపవాసాలు ఉండి దీక్ష పూర్తిచేయడం జరిగింది. వీరందరికి ఆయన సహృదయంతో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అందులో పాల్గొన్నారు. అనంతరం ముస్లీం మతపెద్దలు ఎంపీ పోచా ఘనంగా శాలువలతో పూలమాలలతో సన్మానించారు.

## దళితులను అభివృద్ధి పరిచేందుకే మా ప్రభుత్వం

**పత్తికొండ, ఏప్రిల్21, ప్రభాతవార్త:** పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో ఏపీజీపీ బ్యాంకు ద్వారా పీఎంఎఫ్ఎంఆర్ స్కీమ్ ద్వారా ఎస్సీ గ్రూపుల్లో వెలుగు ఆఫీస్ ద్వారా మహిళ గ్రూపు అభివృద్ధి చెందేందుకు చెరకుపాలు మిషన్ ఏపీజీపీ బ్యాంకు ద్వారా రూ.1.20లక్షలు లోన్ ఇవ్వడం జరిగింది. ఈ స్కీమ్‌ను స్థానిక ఎంపిపి నారాయణదాస్ చేతుల మీదుగా చెకును పంపిణీ చేశారు. వైకేబీ ఏపీఎం మధుబాబు, సిబ్బందితో ఎస్సీ కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎస్సీ కుటుంబాలకు సబ్సిడీ పొందవచ్చన్నారు. కులాలు, మతాలు చూడకుండా మా ప్రభుత్వం పేదలను అభివృద్ధి పరిచేందుకు సంక్షేమ పథకాలు, జీవనోపాధి కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకేపీ సిబ్బంది పురుషోత్తం, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిష్ ఆంధ్ర మొబైల్ ఆటోను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, ఏప్రిల్21, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ మత్స్యకారుల సహకార సంఘానికి రూ.4.49లక్షల విలువ చేసే ఫిష్ ఆంధ్ర మొబైల్ ఆటోను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం వారి స్వగృహం నందు ప్రారంభించారు. అనంతరం మత్స్యకార సంఘం సభ్యులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి శాలువ కప్పి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఫిష్ ఆంధ్ర, క్విట్ ఆంధ్ర అనే నినాదంతో మన వైఎస్సార్ ప్రభుత్వం మత్స్యకారులకు 40శాతం సబ్సిడీతో కూడిన ఫిష్ ఆంధ్ర మొబైల్ ఆటోను మత్స్యకారుల సంఘానికి అందజేయడం జరిగిందని తెలిపారు. దీని వల్ల మత్స్యకారులు చేపలు పట్టిన తరువాత ఇబ్బందులు ఎదుర్కొకుండా ఐస్ డబ్బాలతో కూడిన డబ్బాల్లో చేపలను నింపుకుని ప్రజలకు అమ్మడానికి ఈ ఫిష్ ఆంధ్ర మొబైల్ ఆటోలో ఫిష్ ఆంధ్ర మొబైల్ స్కూటర్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అలాగే ప్రజలకు కూడా ఫ్రెష్‌గా ఉన్నటువంటి చేపలను అందించడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకారుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలతోపాటు మత్స్యకారులకు వేటకు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించడమే కాకుండా చేపలు పట్టడానికి ఉపయోగపడే బోట్లకు డీజిల్‌ను కూడా సబ్సిడీ రూపంలో ఇచ్చి మత్స్యకారులను ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా మనం అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, బనగానపల్లె పట్టణ మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు గోపాల్, సెక్రటరీ నాగేంద్రుడు, సభ్యులు రామాంజనేయులు, పుల్లన్న, మద్దయ్య, నట్టు పుల్లయ్య, శంకరయ్య, చిన్న గుర్రప్ప, జక్కు సుబ్బన్న, జక్కు కిట్టన్న, జక్కు సురేష్, జక్కు సుబ్బయ్య, నత్తి పుల్లయ్య, మోసు రామసుబ్బయ్య తదితర సభ్యులు మరియు తెలుగుపేట ప్రజలు పాల్గొన్నారు.

## పండుగలు మత సామరస్యానికి ప్రతీకలు

**నంద్యాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** పండుగలు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని నంద్యాలపట్టణం 1వ వార్డు కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున పేర్కొన్నారు. శుక్రవారం 1వ వార్డులో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని కౌన్సిలర్ నాగార్జున ఇఫ్తార్ విందు ముస్లీం సోదరులకు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రంజాన్ పండుగను సంతోషంతో జరుపుకోవాలని ముస్లీంల సమస్యల పోరాటానికి ఎల్లవేళల తోడుంటానన్నారు. సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని, పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటుచేయడం అల్లా దీవెనలు లభిస్తాయన్నారు. ముస్లీంలందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు నాగార్జున తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు ప్రజలు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌వ్యాధి పట్ల నిర్లక్ష్యం చూపరాదు

**-ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్సతో ప్రమాదాల నుంచి**

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** క్యాన్సర్ వ్యాధి సోకిన రోగులు వ్యాధి పట్ల నిర్లక్ష్యం చూపించకుండా ప్రాథమిక దశలోనే గుర్తిస్తే చికిత్స ద్వారా నయం చేయవచ్చని వైద్యులు పేర్కొన్నారు. నంద్యాలలో రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాలలో శుక్రవారం క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి అధ్వర్యంలో డైరెక్టరు జి హేమంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గైనకాలజిస్టు డా.గీతావాణి, సర్జికల్ అంకాలజిస్టు డా.సాయి ప్రణితలు మాట్లాడారు. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి అని తెలియక చాల మంది ప్రజలు చనిపోతున్నారని క్యాన్సర్‌లో నోటి క్యాన్సర్, గర్భాశయ, రొమ్ము, ఊపిరితిత్తుల క్యాన్సర్లతో పాటు అనేక క్యాన్సర్లు ఉన్నాయని తెలిపారు. ఈరోగాలను ప్రాథమిక దశలోనే గుర్తించి స్క్రీనింగ్‌చేయడం ద్వారా నివారణ చర్యలు చేపట్టవచ్చని పేర్కొన్నారు. డా.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని ఉదయానంద అసుపత్రిలో క్యాన్సర్‌కు చికిత్స అందిస్తున్నారని ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారికి ఉచిత వైద్యసదుపాయాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వైద్యులను డా.రామకృష్ణారెడ్డి, జి హేమంత్‌రెడ్డిలు సన్మానించారు. ఈకార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి -సీపీఐ

**బనగానపల్లె, ఏప్రిల్21, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీపీఐ, ఏఐటీయుసీ, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆస్థానం రోడ్డులో భారత కమ్యూనిస్ట్ పార్టీ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్యాస్, డీజిల్, పెట్రోల్, నిత్యవసర వస్తువుల ధరలను రోజు రోజుకు పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని ప్రచార భేరి నిర్వహించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, ఏఐటీయుసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపాలకృష్ణ, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కలింగిరి రాముడు, సీపీఐ నాయకులు శివనాగయ్య, సుబ్బయ్య, ఏఐటీయుసీ బనగానపల్లె అధ్యక్షులు కుళాయిస్వామి, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టిఎస్‌ఓ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**నంద్యాల విద్య, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** జాతీయస్థాయిలో మార్చి 25న జరిగిన ఐఎన్‌టిఎస్‌ఓ ఒలంపియాడ్ పరీక్ష ఫలితాల్లో నంద్యాల జోన్ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపినటుల ఏజిఎం సురేష్, ఆర్ఐ కోటయ్యచౌదరి తెలిపారు. స్థానిక చామకాల్వ సమీపంలోని శ్రీచైతన్య పాఠశాలలో శుక్రవారం ప్రతిభ చూపి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. మఖ్యఅతిథిగా హాజరయిన ఎంఇఓ బ్రహ్మం మాట్లాడుతూ ఒలంపియాడ్‌లో జాతీయ స్థాయి లెవెల్-2లో విద్యార్థులు ప్రతిభచూపించి ర్యాంకులు సాధించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఏజీఎం సురేష్ మాట్లాడుతూ జాతీయస్థాయి లెవెల్-2లో 1973 మంది ర్యాంకులు సాధించారని వారిలో చామకాల్వ వద్ద పాఠశాలలో ఉన్న 4 విద్యార్థులు సాధించారన్నారు. వీరికి మెరిట్ సర్టిఫికెట్‌లను ఎంఇఓ బ్రహ్మం చేతులమీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల కో-ఆర్డినేటర్ గోవింద్, ప్రిన్సిపాల్స్ బాబు, విజయలక్ష్మీ, మౌలాబి, రఘునాధ్‌రెడ్డి, దేవా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలపై అదనపు రుసుం వసూలు చేస్తే కఠిన చర్యలు

**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఆరోగ్యశ్రీ సేవలపై అసుపత్రులు అదనపు రుసుం వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా. ఆర్ వెంకటరమణ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా సర్వజన ఆసుపత్రి కానఫరెన్స హాల్‌లో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో డిఎంహెచ్‌ఓ వెంకటరమణ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో డా.వెంకటరమణ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కింద చేసే చికిత్సలకు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా రుసుం వసూలు చేయరాదని ఏమైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తేవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘీస్తే కఠిన చర్యలు తప్పవని ప్రైవేట్ ఆసుపత్రులు రోగులకు సహకరించి మెరుగైన చికిత్సలు అందించి వారి మన్ననలు పొందాలన్నారు. ఈకార్యక్రమంలో నెట్ వర్క్ అసుపత్రుల డాక్టర్లు, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ శ్రీదర్, 108 సంపత్‌కుమార్, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు, ఆరోగ్యమిత్రులు పాల్గొన్నారు.

## పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**-రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ**

నంద్యాల క్రైం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: రంజాన్ పండుగను ముస్లీం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ కే రఘువీర్‌రెడ్డి తెలిపారు. ప్రతి ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సంబందిత ఎస్డీపిఓలకు అదేశాలు జారీచేశామని ఈద్గాల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. అలాగే పండుగల సందర్భంగా సైబర్ నేరగాళ్లు మెయిల్‌కు లింకులు పంపి మోసాలకు పాల్పడే అవకాశాలు ఉన్నందున మేసెజ్‌లును, లింకులను ఓపెన్ చేయవద్దని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేశామని ప్రధాన కూడళ్ళల్లో బోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చాల మంది అఫర్లకు ఆశపడి మోసపోతున్నారని ఈ విషయాన్ని మీడియా ద్వారా తెలియజేసినప్పటికి సైబర్ మోసాల బారీన పడుతూనే ఉన్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ఈసందర్భంగా ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## బాలమేధావికి ఇండియా బుక్‌అఫ్ రికార్డ్స్‌లో చోటు

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** నంద్యాలకు చెందిన బాలమేధావి సేవల మోక్షఅయాన్ (23 నెలలు)కు ఇండియా బుక్‌అఫ్ రికార్డ్స్‌లో చోటు లభించినట్లు బాలుడి తల్లిదండ్రులు తెలిపారు. నంద్యాలపట్టణం అష్టలక్ష్మీ దేవాలయం ప్రాంతానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన తల్లిదండ్రులు సేవల శివ, స్వప్నికల కుమారుడు మోక్షఅయాన్ అపార బాలమేధస్సును ప్రదర్శించి రికార్డ్స్‌లో స్థానం సంపాదించనున్నాడు. 37 రకాల జంతువుల పేర్లు, జాతీయ నాయకులు చిత్రాలను గుర్తించడంతో పాటు వివిధ శబ్దాలను అనుకరించడం వంటి అద్భుతాలను అతిచిన్న వయసులో ప్రదర్శించడంతో రికార్డ్స్‌లో చోటు సంపాదించుకునేందుకు ఇండియా బుక్స్ అఫ్ రికార్డ్స్ అధికారులకు తల్లిదండ్రులు సమాచారాన్ని అందించారు. దీంతో అధికారులు చిన్నారి అయాన్ ప్రతిభ పాఠవాలను పరీక్షించి అధికారికంగా బాలుడి ప్రతిభను గుర్తిస్తు సర్టిఫికెట్‌ను, మెడల్‌ను ప్రధానం చేశారు. త్వరలో రాబోయే ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్‌లో(2023) ఈబాలుడి ప్రతిభను వెలువరించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించనున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

## ఎక్స్‌ప్రెస్ పేరుతో మోసం చేస్తున్న పత్తికొండ ఆర్టీసీ బస్సులు

**పత్తికొండ, ఏప్రిల్21, ప్రభాతవార్త:** పత్తికొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు ఎక్స్‌ప్రెస్ పేరుతో ప్యాసింజర్లను మోసం చేస్తున్నాయి. పత్తికొండ - కర్నూలు తిరిగే బస్సులు పత్తికొండలో మాత్రం కర్నూలుకు పోయేవారు పత్తికొండ- కోడుమూరు-కర్నూలు అని చెబుతూ ఎక్కడపడితే అక్కడ ఆపుతూ ప్రయాణికులను ఎక్కించుకోవడం జరుగుతుంది. గమ్యానికి చేరాలంటే ప్యాసింజర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. కండెక్టర్లు మాత్రం బస్సు ఎక్కే ముందర కోడూమూరు-కర్నూలు తప్ప ఎక్కడా ఆపమని గ్రామీణ ప్రాంతాలు, క్రాస్ రోడ్లు ఎక్కడపడితే అక్కడ ఆపుతూ ప్యాసింజర్లను మోసం చేస్తున్నరన్నారు. ప్యాసింజర్లు బస్సుల్లో డ్రైవర్, కండెక్టర్లతో వాగ్వివాదానికి దిగుతున్నారు. ఎక్స్ ప్రెస్ ఎక్కితే తొందరగా గమ్యస్థానం చేరవచ్చని ప్యాసింజర్లు అనుకుంటుంటే ఎక్స్ ప్రెస్ బస్సు కండెక్టర్లు మాత్రం మధ్య మధ్యలో ఆపుతూ ప్రయాణికులు సరైన సమయానికి గమ్యస్థానానికి చేర్చలేకపోతున్నారని ప్రయాణికులు విమర్శిస్తున్నారు. పత్తికొండ నుండి కర్నూలుకు ఎక్స్ ప్రెస్ రూ.110 చార్జీ వసూళ్లు చేస్తున్నారని అయితే సరైన సమయానికి గమ్యస్థానానికి చేర్చలేకపోతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు వీటి పై దృష్టిసారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## కొత్త పైపులైన్ పనులు పరిశీలన

**కౌతాళం, ఏప్రిల్21, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సహకారంతో మండల నాయకులు దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎస్.పాల్‌దినకర్ ఎన్టీఆర్ నగర్ మెయిన్ రద్దు నుంచి ధర్మన్న ఇంటి వరకు కొత్త కుళాయి పైపున్‌ఏర్పాటు చేశారు. 2.5 ఇంచుల ప్లాస్టిక్ పైపులన్ పనులను చేపట్టారు. పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త పైపులైన్ ఏర్పాటుతో నీటి సరఫరాంతో అంతరాయం లేకుండా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుజ్జిస్వామి, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, వడ్డే రామన్న, ఉమాపతి, మాజీ సర్పంచ్ అవతారం, చౌదరి బసవ, సమద్, వార్డుమెంబర్ రామకృష్ణ, వీరేష్, యర్రాబాషా తదితరులు పాల్గొన్నారు.

## పూలు,పండ్ల తోటల సాగుతో అధికలాభాలు

**గోనెగండ్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** రైతులు పూలు, పండ్లతోటలు సాగు చేసుకొంటే అధికలాభాలు పొందవచ్చునని జిల్లా డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గోనెగండ్లలోని ఉపాధిపనులను ఆయన పరిశీలించారు. రైతు లక్ష్మన్న సాగు చేసిన మల్లెపూల తోటను పీడీ పరిశీలించారు. పూల తోట సాగుకు ఎంత ఖర్చు పెట్టాడు, అందులో ఎంత లాభం వచ్చింది అని రైతును అడిగి తెలుసుకున్నారు. పండ్లతోటలు మునగ మొక్కలను సాగు చేసుకుంటే మరింత లాభాలు వస్తాయని రైతులకు సూచించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి పనులను హాజరు కావాలని కోరారు. ఎస్సీ కాలనీలో ఉన్న చాకిరేవు కుంటలో పూడిక తీత పనులకు ఆయన పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేసుకుంటే ఉపాధికూలీలకు రోజుకు రూ.272 కూలీ వస్తుందని తెలిపారు. ఎండ వేడిమి ఎక్కువగా ఉండటంతో పనులు ఉదయం 6.30 నుంచి 11గంటలలోపు పూర్తి చేసుకోవాలని కోరారు. ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి పనులు జరిగే చోట నీడకోసం టెంట్‌లు ఏర్పాటు చేశారు. అలాగే ఓరేస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీవీవో సిద్దలింగమూర్తి, ఇన్‌చార్జి ఏపీవో, ఇసి ఉస్మాన్ బాష, టీఏ మల్లికార్జున, పీల్డ్‌అసిస్టెంట్ సలాం పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వాన్ని గద్దే దింపే వరకు పోరాటం

**గోనెగండ్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** బీజేపీ ప్రభుత్వం అవలభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేఖంగా పోరాటం చేస్తామని ఈ నెల 30వ తేదీవరకు ప్రచారభేరి, పాదయాత్రలు చేపడుతున్నట్లు సీపీఐ జిల్లా కారవర్గ సభ్యులు పంపన్నగౌడ్, జి.రంగన్న, మండల కార్యదర్శి నాగప్ప, ఏఐటీయూసీ కార్యదర్శి బాలరాజు తెలిపారు. శుక్రవారం గోనెగండ్ల మండలంలోని అలువాల, కులుమాల గ్రామాల్లో ప్రజాభేరి పాదయాత్ర చేపట్టడం జరిగింది. ఎన్నిక సమయంలో బీజేపీ ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హమీలు ఇవ్వలేదని వారన్నారు. ఆదాని అంబానిలకు దేశ సంపదలను దోచి పెడుతున్నారని విమర్శించారు. నిత్యవసర వస్తువులు ధరలు పెంచారని గ్యాస్, పెట్రోల్, డీజిల్, పెంచి ప్రజలపై భారం మోపారని వారన్నారు. నిరుద్యోగం పెరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు

**E-PROCUREMENT TENDER NOTICE**

Dhone Municipality, Poola Bazar, Dhone,
Telephone No 08516-223281,
e-mail id: mc.dhone@cdma.gov.in

**E-Tender :**
**Tender Notification No:-** Tender Notice No.02, 03/General Fund/2023/E1, Dt.21/04/2023 of Dhone Municipality.

| | |
|---|---|
| Name of the Grant | BT & CC Patches General Funds 2022-23. |
| No. of works | 02 Works 3rd Call |
| Last date and time of receipt of Tenders | 01.05.2023 Time: 04:30 P.M |

**E-Tender Website:** https://tender.apeprocurement.gov.in
E-Mail ID for Clarifications / Communication: mc.dhone@cdma.gov.in
**Note:** Any addendum / corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Contact: No's: 9949588370 & 9949588373.
Further details can be seen @e-procurement market place at **www.tender.apeprocurement.gov.in.**

Sd/- (M.Venkateswarlu)
Commissioner
Dhone Municipality

వార్త



## పైన జగన్‌రెడ్డి పన్నులతో ప్రజల నడ్డి విరగొడుతుంటే..

# కింద క్యాష్ ప్రసాద్‌రెడ్డి కుటుంబం కలిసి దోచుకుంటున్నారు..!







**ఆదోని,ఏప్రిల్ 21,ప్రభాతవార్త :** పైన జగన్‌రెడ్డి పన్నులతో ప్రజల నడ్డి విరగొడుతుంటే..కింద ఆదోనిలో క్యాష్ ప్రసాద్‌రెడ్డి కుటుంబం కలిసి ఆదోనిలో కబ్జాలు,దందాలు,సెటిల్‌మెంట్‌లతో,సబ్ రిజిస్టర్ కార్యాలయంలో వాటాలు,ఇసుక,కర్ణాటక మద్యంతో ఆదోనిని దోచుకుంటున్నారని యువగళం బహిరంగ సభలో నారా లోకేష్ ఘాటుగా విమర్శించారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా 77వ రోజు తెదేపా మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు సూరం భాస్కర్‌రెడ్డి,మాన్వి దేవేంద్రప్ప,మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మల ఆధ్వర్యంలో నెట్టెకల్ క్రాస్ నుండి ఆదోని పట్టణం మీదుగా ప్రజలు, విద్యార్థులు,ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ,ఓసిల సమస్యలను తెలుసుకుంటూ వారి నుండి అర్జీలను తీసుకుంటూ ఇస్వి గ్రామం వద్ద వెయ్యి కిలోమీటర్ల మైలురాయి శిలాఫలకాన్ని శంకుస్థాపన చేసి కడితోట క్రాస్ వద్ద బహిరంగ సభకు చేరుకుంది. ఈ బహిరంగ సభలో నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా పాలక పక్షంపై,ఆదోని శాసనసభ్యుడిపై ఘాటుగా వ్యాఖ్యానిస్తూ ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్ కార్యక్రమం మొదలు పెట్టిందని మా నమ్మకం నువ్వే అంటూ ప్రజలు మాత్ర అడుగడుగునా మాకు నమ్మకం లేదు అంటూ చెబుతున్నారన్నారు. మీ ప్రభుత్వం స్టిక్కర్లు వేయాలసింది దేనికో తెలుసా..కరెంటు బిల్లులపై మీ స్టిక్కర్ వేయండి..చెత్త పన్నుపై స్టిక్కర్ పెట్టడం,పెట్రోలుపై మీ స్టిక్కర్ పెట్టడం,దఫాలుగా మద్యపాన నిషేదం అని చెప్పి మద్యం విషయంలో మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి బూమ్ బూమ్,ప్రెసిడెంట్ మెడల్,ఆంధ్రగోల్డ్ అంటూ మద్యమంతా అతనే సృష్టించి పిచ్చి పిచ్చి మద్యంతో రాష్ట్ర ప్రజలను పిచ్చివారిని చేస్తున్నాడన్నారు. ఆదోనిలో నా యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు కొందరు వైసిపి మూకలు గోబ్యాక్ లోకేష్ అంటూ ప్రయత్నించారన్నారు. కర్నూలు జిల్లాకు ఎన్నో పరిశ్రమలు తెచ్చాము..మీరు సహకరిస్తే ఇది పాదయాత్ర,అడ్డుకుంటే దండయాత్ర..మేము ఎన్‌టి రామారావు వారసులం ఆయన శాంతియుతంగా ఉండొచ్చు..కానీ మేము అలా కాదు అడ్డొస్తే తాటతీస్తామన్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిపై ఘాటుగా విమర్శిస్తూ తనయుడు మనోజ్‌రెడ్డి భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు చేస్తున్నాడని స.నం 352లో రూ.50కోట్ల విలువైన 5ఎకరాల భూమి పదేళ్ల క్రితమే శ్రీ లక్ష్మీ వెంచర్లు వేశారని 72మంది ప్లాట్లను కొన్నారు ఆ భూమిని ఇప్పుడు క్యాష్ ప్రసాద్ కొని ప్లాట్లు వేసి దందాలో అమ్ముతున్నారన్నారు. ఇంత తనయుడు మనోజ్‌రెడ్డి విషయానికి వస్తే ఎక్కడ ఎర్రమట్టి దొరికితే స్వాహా,మండిగిరి,కొండాపురం కొండ ఎర్రమట్టి తవ్వేసి అమ్ముతున్నాడన్నారు. కర్ణాటక మద్యం తెచ్చి ఆదోనిలో లోడు దింపుతాడు, కాంట్రాక్టు మరియు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని అమాయకుల దగ్గర కోట్ల రూపాయలు వసూలు చేశాడన్నారు. ఇక ధణాపురం ఒడ్డున 172ఎకరాలు,అరెకల్ మెడికల్ కాలేజ్ దగ్గర 42ఎకరాలు రైతులతో ఎకరా రూ.6లక్షలకి పొలం తీసుకున్నారన్నారు. అదే భూమిని ప్రభుత్వానికి రూ.13లక్షలకు అమ్మి క్యాష్ చేసుకున్నారన్నారు. నేను రైతులకు హామీ ఇస్తున్న ఇక్కడ ఈ భూముల విషయంలో నష్టపోయిన రైతులకు వచ్చేది మన ప్రభుత్వం ఈ క్యాష్ ప్రసాద్‌తో కక్కించి మీకు ఆ క్యాష్ అంతా మీకు కట్టిస్తామన్నారు. ఇంక ఎస్కేడి కాలనీలో ఏకంగా ఏపిఎస్జీ ఓలను భయపడించి వైకాపా కార్యాలయం ఏర్పాటు చేశారు. ఆదోనిలో రోడ్లు బాగోలేవని రవి ప్రశ్నించినందుకు అతడిని చితకబాదారని గుడికంబాల నుంచి వచ్చే ఇసుకను స్వాహా చేస్తున్నారన్నారు. ఇక్కడ ఏ రియల్ ఎస్టేట్ వాళ్లు ప్లాట్లు వేసుకోవాలనుకున్నా క్యాష్ ప్రసాద్‌రెడ్డికి పప్పం కట్టాల్సిందేనని మార్కెట్ యార్డులో జీరో దందా,బైపాస్‌లో క్యాష్ ప్రసాద్ 60ఎకరాల పొలం బైపాస్‌కు అనుబంధం అయ్యేటట్టు మాస్టర్ ప్లాన్ మార్చేశారన్నారు. కనుక వారి భూములు ఉన్నందున బైపాస్ పనులు జరగడం లేదన్నారు. పనులు ఆగాయి మీరందరు అధైర్యపడకండి వచ్చేది మన ప్రభుత్వమే, మన ప్రభుత్వం వచ్చిన వెంటనే సంవత్సరంలోగ పనులు ప్రారంభిస్తామన్నారు. ఇలా పైన నుంచి కింద వరకు దోచుకోవడం దాచుకోవడం తప్ప ఆదోనిని అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. కావున మీరందరు తెదేపాను పైన నుంచి ఆదోని వరకు గెలిపించి పసుపు జెండాను రాష్ట్రవ్యాప్తంగా అఖండ మెజార్టీతో ఎగరేసి తీరుదామన్నారు. ఈ యువగళం ఇంతటి అశేష జనవాహిని మధ్య ఆదోని ప్రజలు విజయవంతం చేసినందుకు మీకు శిరస్సు వంచి పాదాభివందనం పాదాభివదనం చేస్తున్నామని తెలియజేశారు. ఆదోని ఇంచార్జ్ వర్గం అసమ్మతి వర్గం నడుమ ఈ బహిరంగ సభలో లోకేష్ వాహనంపై అసమ్మతి వర్గాన్ని ఇంచార్జ్ వర్గం కనీసం ఆ వాహనంపైకి కూడా ఎక్కించలేని పక్షంలో వాహనంపై ఎక్కించలేనందుకు అసమ్మతి వర్గానికి చెందిన సీనియర్ నాయకులు,కార్యకర్తలు అసహనంతో వెనుదిరిగారు. యువగళం పాదయాత్ర బహిరంగ సభ కార్యక్రమంలో భూమా అఖిల ప్రియ,సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అమర్‌నాథ్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ బిటి నాయుడు,తెదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు

## రేషన్ కార్డులున్న ప్రతిఒక్క ఓసిలకు సంక్షేమ పథకాల్లో అవకాశాలు,వసతులు,సమానత్వం కల్పించాలి



**ఆదోని,ఏప్రిల్ 21,ప్రభాతవార్త :** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 77వ రోజు ఆదోని పట్టణానికి చేరుకుంది. నారా లోకేష్ పాదయాత్రలో ఓసి సంక్షేమ సంఘం వారు వారి సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి,సాయి వంశీ రెడ్డి,భాస్కర్‌రెడ్డి, బ్రహ్మ స్వామిలు మాట్లాడుతూ తరతరాలుగా 308ఉపకులాలకు సంబంధించి పేద,మధ్య తరగతి ఓసిలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ఓసిలకు అన్ని సంక్షేమ పథకాలు,వసతులు,అవకాశాల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. తరాలుగా పాలించేది అగ్రవర్గమే అయినా ఓసిలనే వివక్షతతో సంక్షేమ పథకాలు ఇవ్వ డంలో ఆమడదూరం ఉంచుతున్న గత, ప్రస్తుత ప్రభుత్వాలు కళ్యాణమస్తు పథకం,విద్యావ్యవస్థలో అగ్రవర్ణ పేదలకు సముచిత స్థానం కల్పిస్తూ విదేశీ విద్య ప్రత్యేక వసతి గృహాలు,స్టడీ సెంటర్లు, గ్రూప్స్,కాంపిటీటివ్ ఎగ్జామ్స్,సాఫ్ట్‌వేర్ కోర్సు,హార్డ్‌వేర్,సెల్ఫ్ డెవలప్‌మెంట్ కోర్సు ప్రిపేర్ అవుతున్నటువంటి విద్యార్థులకు ప్రత్యేకంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈడబ్ల్యుఎస్ 10శాతం కోటాన యుద్ద ప్రాతిపదికన అమలయ్యే మాదిరిగా ప్రభుత్వం చొరవ చూపి స్వయం వృత్తులకు ప్రోత్సహిస్తూ వ్యాపార,వాణిజ్య సముదాయాల్లో ప్రోత్సాహకాలు అందిస్తూ సబ్సీడీ కూడుకున్నటువంటి లోన్‌లు అమలు చేయాలన్నారు. ప్రత్యేకమైన కులవృత్తి లేనటువంటి ఓసిలకు వాహనమిత్ర స్కీం కూడా అమలు చేయాలని,రాయలసీమలో ఫ్యాక్షన్‌కు గురైనటువంటి పేదలకు వారి పిల్లలకు విద్యతో సముచిత స్థానం కల్పించాలని కోరారు. అలాగే రాయలసీమ పశ్చిమ ప్రాంతంలో యుద్ద ప్రాతిపదికన నీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేసి రాయలసీమ కరువును తీర్చాలన్నారు. ఇందుకు స్పందించిన నారా లోకేష్ తెదేపా అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డు కలిగిన ఓసిలకు సంబంధించి సంస్కరణలు చేసి కచ్చితంగా ప్రతిఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కమ్మ శ్రీరాములు,ఆర్యవైశ్య రఘు,హరి తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు కత్తిని బహుకరించిన తెలుగు యువత అధ్యక్షుడు



**మద్దికెర,ఏప్రిల్ 21,ప్రభాతవార్త :** టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 1000కి.మీల మైలురాయిని శుక్రవారం చేరుకోవడంతో పత్తికొండ తాలుక టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు ఈడిగ చంద్రశేఖర్‌గౌడ్ నారా లోకేష్‌ని ప్రత్యక్షంగా కలిసి గజమాలతో సత్కరించి కత్తిని బహుమానంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పం నుంచి పాదయాత్ర ప్రారంభమైందని 77రోజుల పాటు 27అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ పాదయాత్ర సాగిందని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14అసెంబ్లీ నియోజకవర్గాలు,ఉమ్మడి అనంతపురంలో 9అసెంబ్లీ నియోజకవర్గాలు,ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగిన యువగళం పాదయాత్ర 77వ రోజు ఆదోనిలో వెయ్యి కిలోమీటర్ల మైలురాయిని చేరుకోవడం జరిగింది. 400రోజుల్లో 4వేల కి.మీలు చేరుకోవాలని పాదయాత్ర ప్రారంభించిన నారా లోకేష్ రోజుకు సగటున 10కి.మీల మేర పాదయాత్ర నిర్వహించాలని తొలుత నిర్ణయించగా లక్ష్యానికి మించి ఇప్పటివరకు సగటున రోజుకు 13కి.మీలు నడక సాగించారన్నారు. పలువురు లోకేష్‌ను కలిసి సమస్యలు చెబుతుండగా మరికొందరు వినతిపత్రాల రూపంలో సమస్యలు తెలియజేస్తున్నారు. వివిధ వర్గాల ప్రజల నుంచి ఇప్పటివరకు 1,300వినతిపత్రాలు యువనేతకు అందాయని త్వరలో ఏపిలో సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తుందన్నారు. తెలుగు తమ్ముళ్లు,అక్కాచెల్లెమ్మలు పార్టీ అధిష్టానానికి కట్టుబడి పార్టీ బలోపేతానికి మరింత కష్టపడాలన్నారు. వర్గపోరులేని పార్టీ ఏది అంటే తెలుగుదేశం పార్టీ అని తెలిసి వచ్చేలా చేస్తామన్నారు. చంద్రబాబును సిఎం చేసేందుకు గ్రామీణ ప్రాంత ప్రజల నుండి పట్టణ ప్రాంత ప్రజల వరకు అందరికి ఇష్టం ఉందన్నారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### మంత్రులు బుగ్గన, గుమ్మనూరు, జిల్లా కలెక్టర్ డా.సృజన

**కర్నూలు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ ,రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన శుక్రవారం ఒక ప్రకటనలో ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్రత, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేళవింపే రంజాన్ పర్వదినమని, ముస్లిం సోదర సోదరీమణులందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని వారు కోరారు. ఈ రంజాన్ పండుగ సందర్భంగా.. అందరికీ అల్లాహ్ ఆశీస్సులు, దీవెనలు అందాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

## జాబ్‌క్యాలెండర్ విడుదలచేసి ఉద్యోగఅవకాశాలు కలించాలనీ ఎంఎల్ఏను కోరిన నిరుద్యోగులు



**పగిడ్యాల,ఏప్రిల్ 21,ప్రభాతవార్త :** నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగఅవకాశాలు కల్పించాలనీ ఎంఎల్ఏ తొగురు ఆర్థర్‌ను నిరుద్యోగులు కోరారు. పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతియేడు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామనీచెప్పారుకానీ 4 యేళ్లుకావస్తున్నా ఇంతవరకు జాబ్‌క్యాలెండర్ విడుదలచేయలేదనీ ఎంఏ,బియిడి ఉన్నత విద్య చదివినా ఉద్యోగఅవకాశాలు లేక ఇబ్బందులకు గురవుతున్నామనీ నిరుద్యోగులు బలరాం, జంబులయ్య ఎంఎల్ఏ ఎదుట అసహనం వ్యక్తం చేశారు. బీసీకాలనీలో తాగునీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామనీ, ఎన్నోసార్లుఅధికారులకు పలుమార్లు విన్నవించామనీ, అయితే అధికారులు రావడం పరిశీలించడం వెళ్లడం తప్పా సమస్యమాత్రం పరిష్కరించలేదనీ ఎమ్మెల్యే ఎదుట రాఘవేంద్రగౌడు, మద్దిలేటి గౌడు, కుమ్మరి శేషన్న, వెంకటేశ్వర్లు విచారం వ్యక్తం చేశారు. స్పందించిన అయన ఆర్‌డబ్ల్యూ ఎఇని పిలిచి ఎందుకు పరిష్కరించలేదనీ ప్రశ్నించారు. ఏదో వివరించేందుకు ప్రయత్నించగా వెంటనే సమస్యను పరిష్కరించాలనీ ఎఇని ఆదేశించారు. ముస్లిం కాలనీలో డ్రైనేజి సమస్యతో సతమతమైపోతున్నామనీ కాలనీవాసులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలనీ ఎమ్మెల్యే సూచించారు. బుడగ జంగాలు కులదృవీకరణ పత్రాలు అందజేయాలనీ కోరారు. సమస్య గురించి అసెంబ్లీలో ప్రాస్థావించాననీ సమస్య రాష్ట్ర పరిధిలోలేదనీ కేంద్రపరిధిలోవుందనీ పరిష్కరించేందుకు ప్రయత్నంచేస్తామనీ ఎమ్మెల్యే తెలిపారు. నిరుపేదలకు గృహాలు మంజూరు చేయాలనీ బుడగజంగాల కాలనీవాసులు కోరారు. స్థానిక నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకునిరాగా స్పందించిన అయనస్థానిక సిబ్బంది ఏమి చేస్తున్నారప్రశ్నించారు. స్థానికంగా ఉన్న సమస్యలను తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలనీ కానీచో తమ దృష్టికితీసుకునివస్తే పరిష్కరించేందుకు కృషిచేస్తామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి, తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివి.రమణ, మండల ఎఇ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ శివకుమార్,ఎపిఎం శ్రీనివాసులు, ఎపిఓ మద్దిలేటి, వైకాపా నాయకులు భూషిగౌడు, యర్రం వెంకటరెడ్డి, గంగిరెడ్డిగారి చిట్టిరెడ్డి, ఉదయకిరణ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు మసీదుల సుభాన్, శంకర్, రామకృష్ణ, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సగినేల వెంకటరమణ, నందికొట్కూరు రూరల్ సిఐ సుధాకరెడ్డి,ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున, బ్రాహ్మణ కొట్కూరు ఎస్ఐ ఓబులేసు, పంచాయతీ కార్యదర్శి సమతాయశోదర, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం



**చిలకలడోణ(మంత్రాలయం),ఏప్రిల్ 21,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నట్లు వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగారు.సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.పెన్షన్లు,రైతు భరోసా,అమ్మఒడి,ఆసరా,చేయూత తదితర సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సొసైటీ ఛైర్మెన్ వెంకటరెడ్డి,సిఈఓ వెంకటేష్,సర్పంచ్ నాగమ్మ,ఎంపిటిసి ఆకుల లక్ష్మి,ఎంపిడిఓ ప్రభావతి,ఏపిఓ తిమ్మారెడ్డి,ఏపిఎం జయశ్రీ,ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మిభాయి,పిఆర్‌జెఈ నరసింహులు, ఏఓగణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా వీచిన గాలికి రహదారికి అడ్డంగా కూలిన చెట్లు...

**మిడుతూరు, ఏప్రిల్21, ప్రభాతవార్త ;** మండలంలోని నంద్యాలకు వెళ్లే రహదారిలో సుంకేసుల రహదారి, చెరుకుచర్ల రహదారుల మధ్య శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో ఉధృతంగా వీచిన గాలులకు రహదారికి అడ్డంగా చెట్లు కూలిపోయాయి. అయితే గాలులు బలంగా వీచినా తేలికపాటి వర్షం పడింది. వెంటనే రహదారిపై అడ్డంగా పడిన చెట్లను తొలగించకపోతే బస్సులు, ఇతర వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది.

## అష్ట కళ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించండి

:- మంత్రి జయరాంను కోరిన లేపాక్షి చైర్మన్ విజయలక్ష్మి



**ఆలూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త :** అష్ట కళ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అష్టకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్మన్ బడిగింజల విజయలక్ష్మి మంత్రి జయరాంను కోరారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి గుమ్మనూరు జయరాంను కలిసి గౌతమ బుద్దుడి విగ్రహాన్ని మంత్రికి బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అష్ట కళాకారులను ప్రోత్సహించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి,లేపాక్షి ఎంపోరియం మేనేజర్ తిమ్మయ్య తదితరులున్నారు.

## రంజాన్ తోఫా కిట్లను పంపిణి చేసిన టిజి భరత్



**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని హెల్పింగ్ హ్యాండ్స్ మైనార్టీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా కిట్లను కర్నూలు అసెంబ్లీ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ టిజి భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణి చేశారు. ఈసందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని సొసైటి సభ్యులు కిట్లను పంపిణిచేయడం అభినందనీయం అన్నారు. అలాగే సొసైటి ద్వారా కుట్టు శిక్షణ కార్యక్రమం ద్వారా పేద మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తనవంతు సహకారం ఇలాంటి కార్యక్రమాలకు అందజేస్తానని తెలిపారు. కొందరు మాత్రమే సామాజిక కార్యక్రమాలు చేయడానికి ముందుకువస్తారని తాను మాత్రం ఎల్లవేళల ముందుంటానని ఏదైనా ప్రాజెక్టు రూపకల్పన చేసి తన దగ్గరకు వస్తే దానికి సంబంధించిన ఖర్చు మొత్తాన్ని తాను భరించేందుకు సిద్దంగా ఉన్నానని భరోసా ఇచ్చారు. గత 20 సంవత్సరాలుగా తన తండ్రి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రజల నుంచి ఏది ఆశించి సేవా కార్యక్రమాలు చేయడం లేదని కేవలం ప్రజల కోసమే చేస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు, టీజి భరత్ తెలిపారు.

## ఆలూరు సీఐ ఈశ్వరయ్య పై వేటు

ఇసుక దందాలో బెదిరింపులే కారణం

**కర్నూలు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** ఆలూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్యపై పోలీసు ఉన్నతాధికారులు వేటు వేశారు. జిల్లాకు కొత్త ఎస్పీగా కృష్ణకాంత్ రావడంతోనే పోలీస్ శాఖ ప్రక్షాళన ప్రారంభమైంది. అందులో భాగంగా పోలీస్ అధికారులపై వేటుపడుతూ వస్తోంది. అదే క్రమంలో ఆలూరు సిఐ ఈశ్వరయ్య ఇసుక వ్యాపారిని ఫోన్లో బెదిరించారు. ఆ బెదిరించిన ఆడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టి పోలీసు పరువును కాస్త బజార్ పాలు చేసింది. ఆ విషయంపై విచారణ చేసిన పోలీసు ఉన్నతాధికారులు ఆయనను వేకెన్సీ రిజర్వుకు పిలిచారు. కర్నూలు జిల్లా వేకెన్సీ రిజర్వులో ఆయన పోస్టింగ్ లేకుండా వెయిట్ చేయాల్సి ఉంటుంది. వెంకట్ అనే ఇన్స్పెక్టర్ను తాత్కాలిక అటాచ్మెంట్ పై ఆలూరుకు పంపించారు. ఏది ఏమైనా కొంతకాలంగా విమర్శలపాలు అవుతున్న పోలీస్ శాఖను చక్కదిదేద పని ఉన్నతాధికారులు చేయడం పట్ల ప్రజాసంఘాలు ప్రజలు హర్షం వ్యక్తం. చేస్తున్నారు

## పౌరులకు సకాలంలో సేవలందించాలి

**కర్నూలు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** పౌరులకు సకాలంలో సేవలందించడమే లక్ష్యంగా సివిల్ సర్వెంట్లందరూ పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన పిలుపునిచ్చారు.16వ సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ తో కలిసి కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా ఉద్యోగులు పౌరులకు సకాలంలో మెరుగైన సేవలు అందించేందుకు పునరంకితం కావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా మనం ఎవరి కోసం పనిచేస్తున్నామో వారికి సకాలంలో సత్వర సేవలు అందించడం ద్వారా వారికి మేలు చేకూర్చాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తా

**వెల్దుర్తి,ఏప్రిల్21,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తిలో ప్రతి శుక్రవారం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయానికి వచ్చిన ఆమె ఎంపిపి కార్యాలయంలో కూర్చున్నారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను విన్నారు.వాటి పరిష్కారానికి ఆమె చర్యలు తీసుకున్నారు.

## ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటపపు చేసిన దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి



**కౌతాళం, ఏప్రిల్21, ప్రభాతవార్త ;** మండలంలోని ముస్లీం సోదరులకు ముందుగా వైఎస్సార్సీపీ మండల నాయకులు దేశాయి ప్రహ్లాద్ ఆచారి రంజాన్ శుభాకాంక్షలను తెలియజేశారు. రంజాన్‌మాసం సందర్భంగా కౌతాళంలోని ముస్లీం సోదరులకు ఆయన శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కౌతాళం మండల కేంద్రంలోని స్థానిక నూరాని మజీద్, జామియా మజీద్, మదీన మజీద్, అక్సా మజీద్‌కు వచ్చిన ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ రంజాన్‌మాసంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని దేశాయి ప్రహ్లాద్ ఆచారి అన్నారు. ఆ అల్లా కృప ప్రతిఒక్కరి మీద ఉండాలని మండల ప్రపజలు సుఖసంతోషాలు, సుభిక్షంగా ఉండాలని, అలాగే ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మళ్లీ ఈసారి ఎమ్మెల్యేగా గెలవాలని అల్లాను ప్రార్థించారు. ఈ ఇఫ్తార్ విందులో భారీ సంఖ్యలో ముస్లీం సోదరులు, మతపెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల నాయకులు, ఎంపీపీ బుజ్జిస్వామి, మాజీ ఎంపీటీసీ చౌదరి బసవ, సర్పంచ్ పాల్‌దినకర్, దేశాయి విశాల్, వెంకటరామరాజు, సమద్, వజీఈ ఉప సర్పంచ్ ఉమాపతి, మాజీ సర్పంచ్ అవతారం, రాజమ హ్మద్, ఉప సర్పంచ్ తిక్కయ్య, భీమేష్, బసవ, శ్రీకాంత్, రామంజి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

; ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**గడివేముల, ఏప్రిల్21, ప్రభాతవార్త ;** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం పెట్టుకుందని, వంద శాతం ప్రభుత్వ పథకాలను అందించిన ఘనత జగన్‌కే సాధ్యమయ్యిందని ఎమ్మెల్యే, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు, నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం గడివేముల మండలంలోని తిరుపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో న్విహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ముందుకెళ్లారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన, అవినీతిరహిత పాలన సాగిస్తున్నాడన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, వైఎస్సార్సీపీ నాయకులు వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, భూపాల్, మధు, రమేష్, శంకర్‌రెడ్డి, పరమేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మాధమ్మ, బాలచెన్ని, నాగేశ్వరరెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డి, రాము, సునీల్, రాఘవయ్య, వెంకటకృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి, శివరామిరెడ్డి, పుల్లయ్య, ఎల్లారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రవి, పలువురు గడివేముల మండలంలోని నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## మోటార్‌సైకిల్, టాటాఏస్ ఢీ.....

– ముగ్గురికి గాయాలు

**గడివేముల, ఏప్రిల్21, ప్రభాతవార్త ;** మండలంలోని తలముడిపి బాట దగ్గర లో ద్విచక్ర వాహనం, టాటాఏస్ శుక్రవారం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎల్.కె.తండా గ్రామానికి చెందిన కేశవులునాయక్, బాబునాయక్, మరొక వ్యక్తి గా యపడ్డారు. గాయపడిన వ్యక్తులను అంబులెన్స్ ద్వారా నంద్యాలకు తరలించారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**అవుకు,ఏప్రిల్21,ప్రభాతవార్త:** బనగానపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గల అవుకు మండలంలో అంగన్‌వాడీ ఆయా -1,అంగన్‌వాడీ కార్యకర్త -1 పోస్టులకు అర్హులైన స్త్రీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమామహేశ్వరమ్మ తెలియజేశారు.అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు అభ్యర్థి తప్పనిసరిగా పదవ తరగతి పాసై ఉండాలని 1/7/2022 నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు ఉండాలని తప్పనిసరిగా వివాహితురాలై స్థానిక నివాసురాలై ఉండాలని ఆమె తెలియజేశారు.అంగన్‌వాడీ ఆయా పోస్టుకు అభ్యర్థి 7వ తరగతి పాసై 1/7/2022 నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు ఉండాలని మరియు తప్పనిసరిగా వివాహితురాలై స్థానిక నివాసురాలై ఉండాలని ఆమె తెలియజేశారు.

## డిఎస్పీ కార్యాలయం తనిఖీ : డిఐజి,ఎస్పీ



**కర్నూలు క్రైమ్,ఏప్రిల్,21,ప్రభాతవార్త :-** కర్నూలు డిఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసినట్లు కర్నూలు రేంజ్ డిఐజి ఎస్ సెంథిల్ కుమార్ కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ లు తెలియజేశారు. పోలీసు సిబ్బంది కర్నూలు రేంజ్ డిఐజికి గౌరవందనం చేశారు.వారు మాట్లాడుతూ కర్నూలు సబ్ డివిజన్‌లోని కేసుల పురోగతి పై వివరాలను ఆరా తీసి క్రైమ్ రివ్యూ రికార్డులను పరిశీలించారు.శాంతిభద్రతల గురించి కర్నూలు డిఎస్పీ మహేష్‌తో చర్చించి కేసులను సమీక్షించారు.చట్ట వ్యతిరేక కార్యాకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు.అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు.పెండింగ్ కేసుల విచారణను వేగవంతం చేయాలన్నారు.దిశ యాప్ సైబర్ క్రైం సీసీ కెమెరాల ప్రాముఖ్యతల పై అవగాహన చేయాలన్నారు.అనంతరం కర్నూలు రూరల్ సర్కిల్ పోలీసు స్టేషన్‌ను కూడా డిఐజి తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు పట్టణ డిఎస్పీ కెవి మహేష్ సిఐలు తిమ్మారెడ్డి శ్రీనివాసులు రామలింగయ్య శంకరయ్య త్రబేజ్ శ్రీధర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో గ్రీవెన్స్ డే




**నంద్యాల క్రైం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్పీ రఘువీర్‌రెడ్డి వివిధ పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తున్న 12 మంది సిబ్బంది నుంచి పరస్పర బదిలీ, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్టు బదిలీల గురించి విన్నవించుకున్నారు. ఎస్పీ రఘువీర్‌రెడ్డి సిబ్బంది సమస్యలు విని తగిన పరిస్కారం చూపుతానని సిబ్బందికి భరోసా ఇచ్చారు. సిబ్బంది యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిస్కరించానలి సంబంధిత జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులను అదేశించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి సిఐ దస్తగిరి బాబు, ఎస్పీ సిసి నాగరాజులు పాల్గొన్నారు.